




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 124 | కర్నూలు | శనివారం 31 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








# ఏపీలో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి



ఢిల్లీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఐఐ సదస్సులు నిర్వహించానని, తాను మొదటి నుంచీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చాయని పేర్కొన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగుతుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు సీఎం చంద్రబాబు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని వెల్లడించారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని, విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. ఏడాదిలోనే ఏపీలో రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులతో 4.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. పారిశ్రామికవేత్తలను ఏపీకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఏపీలో పలు రంగాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని, 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. ఏపీలో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని ఆయన ఆకాంక్షించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దేశ వ్యాప్తంగా విజృంభిస్తోన్న కరోనా.. 1828కి పెరిగిన కేసులు..



అనీలతిట: కరోనా ప్రపంచాన్ని మరోసారి అతలాకుతలం చేస్తోంది. అమెరికా, సింగపూర్, హాంకాంగ్, థాయిలాండ్ దేశాలలో ఇప్పటికే పలు ఆసుపత్రులు కరోనా కేసులతో నిండిపోయాయి. క్రమంగా భారతదేశంలో కూడా కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశంలో 1,828 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. 15 మంది కరోనాతో మృతి చెందారు. అందులో ఆరుగురు మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారు. గుజరాత్‌లో గురువారం ఆరు కొత్త కేసులు నమోదయ్యాయి. వారిలో 8 నెలల శిశువు కూడా ఉంది. ప్రస్తుతం ఆ శిశువు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కేరళలో మొత్తం 727 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో ఓమిక్రాన్ ఏఔ వేరియంట్ ఒఈ7 కేసులు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి విజయన్ ధృవీకరించారు. జనవరి నుంచి మహారాష్ట్ర కోవిడ్ పరీక్షలు నిర్వహించగా మొత్తం ఇప్పటి వలరకు 9,500 కి పైగా కేసులు నమోదు అయ్యాయి. గురువారం ఒక్క రోజే 79 కొత్త కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ముంబైలో 373 కేసులు పెరిగాయి.

## గిరిజనుల సమస్య తీరిందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అల్లూరి సీతారామరాజు జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రూ. 87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ఖఋఉ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఖఓఏంఔఓంఔ పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ. 1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## సినీ అవార్డులపై రెండు ప్రభుత్వాలు అవగాహనకు రావాలి: మురళీమోహన్

హైదరాబాద్: ఒకే సినిమాకు రెండు ప్రభుత్వాలు అవార్డులు ఇవ్వడం బాగోదని ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ తెలిపారు. ఎపిలోనూ సినీ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ అవార్డులపై రెండు ప్రభుత్వాలు అవగాహనకు రావాలని, ఒక ఏడాది తెలంగాణ, మరో ఏడాది ఎపి ప్రభుత్వం అవార్డులు ఇవ్వాలని సూచించారు. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలని, సినిమాలను తెలంగాణ, ఆంధ్రా అంటూ వేర్వేరుగా చూడొద్దని కోరారు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటేనని, తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారని మురళీమోహన్ పేర్కొన్నారు.




# పాక్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్



పాట్నా, మే 30: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటనలో భాగంగా ఈ గడ్డపై నుంచి గతంలో తాను ఇచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తాము అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీ ప్రధాని మోదీ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. మన మహిళ సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని తెలిపారు. వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటుందో రూచి చూపించామని చెప్పారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతోన్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొద్ది నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీ యూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల స్టేట్‌గా ఏపీ.. ఇదే మా లక్ష్యం



విజయవాడ, మే 30: తాను కూడా చార్టేడ్ అకౌంటెంట్ కావాలనుకుని ఆర్టికల్స్ కూడా చేశానని.. చివరకు పొలిటీషియన్ అయ్యానని అన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్ ఐసీఏఐ జాతీయ విద్యార్థుల సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కొన్ని లెక్కలకు సంబందించి ఆరు సంవత్సరాల తరువాత ఆడిటింగ్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ లెక్కలు ఇంకా ఆలస్యం కావడం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడుకైనా చార్టేడ్ అకౌంటెంట్ లేదా లాయర్ సహాయం తప్పనిసరని అన్నారు. వ్యవసాయాదారిత దేశం టెక్నాలజీ ఆదారిత ఆర్థిక వ్యవస్థగా మారుతోందన్నారు. కొనుగోలు శక్తిలో మనదేశం జపాన్‌ను దాటేసిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి త్వరలో అంతర్జాతీయ కంపెనీలు, గ్లోబల్ చైన్లు రాబోతున్నాయన్నారు. 'వాటికి మీ అవసరం ఉంది, ఈ ఏడాది చివరకు భారతదేశం నాలుగు ట్రిలియన్ డాలర్ల ఏకనామిగా మారుతుంది' అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 2.4 ట్రిలియన్ డాలర్ల స్టేట్‌గా 2047 నాటికి ఏపీ లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. వాట్సాప్ ద్వారా పంట కొనుగోలుకు అవకాశం ఇస్తే 74 వేల మంది రిజిస్ట్రార్ అయి 18 వేల మంది తమ పంటను పూర్తి స్థాయిలో టెక్నాలజీని వాడుకుని అమ్మారన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. రైతులు అమ్మిన ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

## లిక్కర్ స్కాంలో నిందితుల విచారణ.. సిట్ ప్రశ్నలు ఇవే

విజయవాడ, మే 30: ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాంలో నిందితుల విచారణ కొనసాగుతోంది. ఏసీబీ కోర్టు అనుమతితో లిక్కర్ స్కాంలో నలుగురు నిందితులను ఉదయం సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. నలుగురు నిందితులను సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు నేరుగా విచారించారు. దాదాపు ఐదు గంటలుగా విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితు ఏ1 రాజ్ కసిరెడ్డితో పాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ చీఫ్ విచారించారు. స్కాంలో ఈ నలుగురి పాత్ర కీలకంగా ఉందని ఇప్పటికే సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. కస్టడీలో భాగంగా స్కాంలో వసూలు చేసిన డబ్బును ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు, ఎక్కడ ఖరీదైన ఆస్తులు కొన్నారని నిందితులను సిట్ చీఫ్ ప్రశ్నించారు. ఖరీదైన కార్లు ఎవరి కోసం కొన్నారని ప్రశ్నలు సంధించారు. అలాగే నిందితుల కుటుంబ సభ్యుల వ్యాపారాల్లో పెట్టుబడులుగా వచ్చిన డబ్బుల గురించి బ్యాంక్ అకౌంట్స్ ఆధారంగా నిందితులను ప్రశ్నించారు సిట్ చీఫ్. 2019 - 2024 సమయంలో నిందితులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను రిజిస్ట్రార్ శాఖ నుంచి సిట్ సేకరించింది. దీంతో ఈ ఆస్తుల వివరాలపై నిందితులను సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. లిక్కర్ కేసులో సిట్ అధికారులు విచారణ వేగవంతం చేశారు. ఈ కేసులో మొత్తం ఏడుగురిని సిట్ అరెస్ట్ చేసింది. వారిలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి, పాత్రధారిగా ఉన్నట్లు సిట్ గుర్తించింది. ఆయన తరువాత అరెస్ట్ చేసిన సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణుక్య, దిలీప్ పాత్ర కొంత మేరే అని సిట్ విచారణలో బయటపడింది. అయితే ముందుగా కసిరెడ్డిని అరెస్ట్ చేసి విచారించగా.. అతడు ఇచ్చిన సమాచారం మేరకు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప పాత్రలు కూడా కీలకం అని గుర్తించి.. వారిని ఇటీవలే అరెస్ట్ చేశారు.

# సంపాదకీయం

## పాకిస్తాన్ నోట శాంతి మంత్రం

దెబ్బకు పాకిస్తాన్ దిగొస్తో?ంది. భారత్ చేస్తున్న ఒత్తిళ్లకు పాకిస్తాన్ తలలో జేజమ్మ దిగొచ్చింది. జమ్మూ కశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకలు మరణించారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 9 ఉగ్రస్థావరాలు ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్తాన్ ప్రతిదాడులకు దిగడంతో భారత్ వాటిని తిప్పి కొట్టడంతోపాటు పాకిస్తాన్‌లోని 11 ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేసింది. దీంతో ఆందోళనతో సీజ్‌ఫైర్‌కు వచ్చింది. తాజాగా శాంతి మంత్రి జపిస్తోంది.భారతదేశం దౌత్యపరంగా, సైనికపరంగా చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యల నేపథ్యంలో, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారు. ఇరాన్‌లో జరిగిన ఒక కీలక సమావేశంలో, కశ్మీర్‌తోసహా దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదాస్పద అంశాలపై భారత్‌తో చర్చలకు సిద్ధమని ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన పాకిస్తాన్ దౌత్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో వెలువడటం గమనార్హం. భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ వేదికలపై గట్టిగా పోరాడుతూ, పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో ఈ ప్రకటన ఒక కీలక మలుపుగా పరిగణించబడుతోంది. భారతదేశం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సింధూర్' ద్వారా సైనిక చర్యలు చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత సైన్యం, పాకిస్తాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడిని కూడా తీవ్రతరం చేసింది. పాకిస్తాన్ రాయబారులను వెనక్కి పంపడం, ఉగ్రవాదానికి పాక్ మద్దతును అంతర్జాతీయంగా బహిర్గతం చేయడం వంటి చర్యల ద్వారా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. 33 దేశాలలో భారత ఎంపీల బృందాలు పర్యటిస్తూ, పాక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టాయి. అగ్రరాజ్యాలతో సహా పలు దేశాలు భారత్ వైపు నిలిచాయి, ఇంకా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐఎంఎఫ్) పాకిస్తాన్‌కు నిధులు అందించవద్దని భారత్ విజ్ఞప్తి చేసింది.టెహ్రాన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీతో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ జరిపిన చర్చల సందర్భంగా ఈ శాంతి ప్రతిపాదన వెలువడింది. ఈ సమావేశంలో పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అసీమ్ మునీర్ కూడా పాల్గొన్నారు. భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు పాకిస్తాన్ పత్రిక 'ది డాన్' పేర్కొంది. షరీఫ్ తన ప్రకటనలో, కశ్మీర్, ఉగ్రవాదం, నీటి పంపకం, వాణిజ్యం వంటి అన్ని వివాదాస్పద అంశాలపై సామరస్యపూర్వక చర్చలకు సిద్ధమని, పాకిస్తాన్ శాంతి కోసం చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఇరాన్ ఈ ప్రతిపాదనను స్వాగతించి, భారత్?పాక్ మధ్య వివాదాలు త్వరలో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.ముఖ్యంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇక అప్పటి నుంచి పాకిస్థాన్‌కు నీళ్లు వెళ్లకుండా చేస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు తర్వాత పాకిస్థాన్ మంత్రులంతా భారత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ నీళ్లను ఆపేస్తే తామేమీ ఊరుకోమని, యుద్ధం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నదిపై నిర్మాణాన్ని అయినా బాంబులు పెట్టి పేల్చేస్తామని అన్నారు. పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో ఏమన్నారంటే.. సింధు నదిలో పాకిస్థాన్ నీళ్లైనా పారాలి లేదా భారతీయుల రక్తమైనా పారాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా భారత్‌ను భయపెట్టే ప్రయత్నం చేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ శాంతి చర్చల ప్రతిపాదనపై స్పందిస్తూ, చర్చలు జరిగినా అవి పరిమిత అంశాలకే పరిమితమవుతాయని స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఆధీనంలోని కశ్మీర్ (పీవోకే), ఉగ్రవాదంపై దృష్టి సారించే అంశాలపై మాత్రమే చర్చలు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో, భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టి వైఖరిని కొనసాగిస్తోంది. ఈ దాడి భారత్?పాక్ సంబంధాలలో మరో సంక్షోభాన్ని సష్టించింది, దీని ఫలితంగా భారత్ తన దౌత్య ఒత్తిడిని మరింత ఉధృతం చేసింది. ఉద్రికత్త పరిస్థితుల గురించి పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. తదుపరి స్థాయికి కూడా మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. "ప్రపంచం మధ్యవర్తిత్వం వహిస్తే, మేం దానికి కూడా సిద్ధంగా ఉన్నాం, కానీ మేం మా రక్షణను తగ్గించం అని అన్నారు. అయితే రెండు అణ్వాయుధ శక్తుల మధ్య యుద్ధం మొత్తం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయం. కాగా, భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇదే విషయమై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇప్పటికే పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి, ఆర్మీ చీఫ్ తో మాట్లాడారు. మరి చూడాలి అమెరి కా విదేశాంగ మంత్రితో చర్చలు జరిపిన తర్వాత పాకిస్తాన్ ఉప ప్రధాని చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్పందిస్తుందో లేదో.భారత్?పాకిస్తాన్ మధ్య శాంతి చర్చలు చరిత్రలో అనేకసార్లు ప్రయత్నించబడ్డాయి, అయితే ఉగ్రవాదం, కశ్మీర్ వివాదం వంటి అంశాలు ఎల్లప్పుడూ అడ్డంకిగా నిలిచాయి." ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో, పాకిస్తాన్ తాజా శాంతి ప్రతిపాదనను భారత్ అనుమానంతోనే చూస్తోంది. అంతర్జాతీయ ఒత్తిడి, ఇరాన్ వంటి దేశాల మధ్యవర్తిత్వం ఈ చర్చలకు కొత్త ఊపును తెచ్చే అవకాశం ఉంది.

## ప్రజలకు హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం పై వెన్నుపోటు దినోత్సవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు పిలుపు,





ఎమ్మిగనూర్ ,మే, 30 (శ్రీ చక్ర):–ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలతో వ్యూహాత్మక సమీక్షా సమావేశం నిర్వహించి వెన్నుపోటు దినోత్సవ నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు దిశానిర్దేశం చేశారు..వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గలలో నిర్వహించనున్న "వెన్నుపోటు దినోత్సవం" అనే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గ స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక అధ్యక్షత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రఘు,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర విరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు వై. రుద్రగౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి,రాష్ట్ర మేధావుల పోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, సమావేశంలో నాయకులు మాటాడుతూ "పది లక్షల ఉద్యోగాలు, ఉచిత బస్సు ప్రయాణాలు,తల్లికి వందనం,"అన్నదాత సుఖీభవ పథకం", 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలం గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం చాలా దుర్మార్గమైన పాలన అని ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వము అంటే వెన్నుపోటు ప్రభుత్వమని వైకాపా కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీలో బలోపేతం సాధించడానికి, స్థానిక స్థాయిలో చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలకు, గ్రామం నుండి బూత్ స్థాయికి విస్తరించే వ్యూహాలకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.ప్రతి కార్యకర్త ఇంటింటా వెళ్లి ప్రజలతో నేరుగా మమేకమై అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగట్టే పనిలో నిబద్ధతగా పాల్గొనాలని వైకాపా నాయకులకు సూచించారు.అటువంటి కార్యక్రమాల్లో భాగంగా, ఎమ్మిగనూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి తహసీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మినూరు వైకాపా ఇన్చార్జ్ బుట్టా రేణుకపార్టీ శ్రేణులకు మరియు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ చర్యల ద్వారా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని బలంగా బయటపెడుతూ, కూటమి ప్రభుత్వ అసమర్థతకు ప్రజాస్వామ్య రూపంలో వ్యతిరేకతను వ్యక్తం చేయాలని పార్టీలో స్పష్టంగా నిర్ణయించారు. వైకాపా ఇన్చార్జి బుట్టా రేణుక మాట్లాడుతూ: "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలుపు మేరకు జూన్ 4న నిర్వహించనున్న 'వెన్నుపోటు దినోత్సవం' నిరసన కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని, ప్రతి బూత్ స్థాయిలోని ప్రజలతో కలిసి విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. పార్టీ కార్యకర్తలందరూ పట్టుదలతో, సమిష్టి కృషితో కలిసి అందరూ మమేకమై ముందుకు రావడం ద్వారా కూటమి మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ ఉద్యమం ప్రజల హక్కుల కోసం సాగించే ఉద్యమంగా మారాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు,ఇంచార్జులు,ఎంపీపీలు ,సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు,జిల్లా/నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు,మండల/పట్టణ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన పిల్లలను అప్పగించడానికి ఒప్పుకోక భార్య,అత్తపై కత్తితో దాడి







పెద్దకడబూరు, మే,30 (శ్రీ చక్ర):– పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల గ్రామంలో వ్యవసాయ కూలీ రైతు బోయ రంగన్న కూతురు అయిన బి.జయంతి ని ఆలూరు మండలం అంగస్కల్లు గ్రామానికి చెందిన వేమారెడ్డికి గత 15 సంవత్సరాల కిందటే ఇచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం కావడంతో వారు ఇరువురు భార్య భర్తలు విడాకుల కోసం కోర్టును ఆశ్రయించగా వారికి విడాకులు పత్రాలు కూడా మంజూరైనట్లు సమాచారం. వారి ఇరువురు భార్యాభర్తలు మధ్య ఇద్దరు పిల్లల కోసం నా ఇద్దరు కొడుకులు నా దగ్గరే ఉండాలని తల్లి, మరోపక్క నాకు పుట్టిన ఇద్దరు కొడుకులు నా దగ్గరే ఉండాలని తండ్రి వారిద్దరి భార్యాభర్తల మధ్య చాలా రోజుల నుండి ఇదే గొడవ జరుగుతుండడంతో ఆ ఇద్దరు కొడుకులు మాత్రం తండ్రి దగ్గరే ఉండడంతో అయినా కూడా భార్య,భర్తలు ఇద్దరి మధ్య కోర్టులో వాదోపవాదాలు జరుగుతుండడంతో భార్య భర్తలు ఇద్దరు కలిసి నా పిల్లలు నాకంటే నాకు అని రెచ్చిపోతుండడంతో భర్త చనికావేశం మీద అంగస్కల్ నుండి భార్య పుట్టినిల్లు అయిన బి.జయంతి ది కమ్మదహాల్ గ్రామానికి వచ్చి ఎవరూ లేని సమయంలో గ్రామంలోని అందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా పట్టపగలే కంబదహాల గ్రామానికి వచ్చి భార్య బి.జయంతి పై, అత్త జయమ్మ పై వేట కొడవలితో దాడి చేయగా వారికి పూర్తిగా గాయాలు కావడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడ నుండి ప్రభుత్వ వైద్యులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాలని సూచించడంతో హుటాహుటిన ప్రైవేటు అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వేట కొడవలితో దాడి చేసిన వ్యక్తినీ గ్రామస్తులు అందరూ పట్టుకొని పెద్దకడుబూరు పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడు ఇప్పుడు ప్రస్తుతానికి పెద్దకడబూరు పోలీస్ స్టేషన్లో ఉన్నట్లు సమాచారం

## విజయనగరంలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో యోగాంధ్ర

**రామధనుస్సు ఆకృతిలో 1500 మంది యోగాసనాలు ప్రదర్శన**

**పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జె.సి. సేతుమాధవన్**

**మన పూర్వీకులు అందించిన గొప్ప ఆస్తి యోగ**

**యోగపై అందరిలో అవగాహన కల్పించేందుకే యోగాంధ్ర - మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం, మే 30 :పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా జిల్లాలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ క్షేత్రంలో కొలువుదీరిన రామనారాయణుని పాదాల చెంత రామధనుస్సు ఆకృతిలో రాష్ట్ర మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సహా సుమారు 1500 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు భక్తి ప్రపత్తులతో యోగాసనాలు వేశారు. ఉదయాన్నే ఏడు గంటలకు పెద్ద ఎత్తున ప్రజలు, యోగ పట్ల ఆసక్తి గల వారంతా తెల్లని దుస్తులు ధరించి యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు ప్రదర్శించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ గురువులు డా.ఆరిశెట్టి ఇందుమతి, ఆరి సుందరశివరావులు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సుమారు 45 నిముషాల పాటు పలు యోగసనాలు వేయించారు. యోగాసనాల ప్రదర్శన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రామనారాయణ దర్శనాన్ని కల్పించడంతోపాటు తీర్థ ప్రసాదాలను ఎన్.సి.ఎస్.ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జె.సి. సేతుమాధవన్, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్యాటక అధికారి కుమారస్వామి, డి.ఎన్.డి.ఓ. వెంకటేశ్వరరావు, డి.ఎం.హెచ్.ఓ. జీవనరాణి, ఆయుష్ అధికారి ఆనందరావు తదితరులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ తదితరులను ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధులు దుశ్శాలువతో సత్కరించారు.తొలుత యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సాగర తీరంపై నిఘా

పాకిస్తాన్ తో యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా రెడ్ అలెర్ట్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఉగ్రవాదుల నుంచి దాడులు ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. దీంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ప్రధాన నగరాలతో పాటు వీరప్రాంతాలపై దృష్టి పెట్టాయి. అందులో భాగంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా విశాఖ నగరం పై దృష్టి సారించింది. అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. ఆసియాలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా గుర్తింపు ఉంది. సిటీ ఆఫ్ డెస్టినీ గా పేరు గడించిన విశాఖ ఉన్నది సముద్ర తీర ప్రాంతంలోనే. అందుకే ఉగ్రదాడులకు అవకాశం చాలా ఎక్కువ. అందుకే కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అడుగడుగునా నిఘా పెంచింది.ప్రస్తుతం విశాఖ నగరాన్నిపోలీసులు జల్లెడ పడుతున్నారు. రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోదాలు జరుపుతున్నారు. విశాఖలో అణువణువు గాలిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖ నగరవ్యాప్తంగా పోలీస్ తనిఖీలు కొనసాగుతున్నాయి. అనుమానితులను గుర్తించి వారి కదలికలపై నిఘా పెడుతున్నారు. విశాఖలో ప్రతి కూడలి వద్ద పోలీసుల పహారా పెరిగింది. ప్రయాణికులపై అనుమానం వస్తే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. వారి ప్రయాణ వివరాలను తెలుసుకుంటున్నారు.అయితే విశాఖ నగరంపై ఈ స్థాయిలో దృష్టి పెట్టడానికి గత అనుభవాలు ఒక కారణం. 1971లో విశాఖ టార్గెట్ గా పాకిస్తాన్ జలాంతర్గామితో దాడి చేసింది. దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నితమైన ప్రదేశాలలో నిఘా పెంచడమే కాదు.. పోలీసులు నగరాన్ని పహారా కాస్తున్నారు. దేశ సరిహద్దుల్లో టెన్షన్ వాతావరణం ఉంది. విశాఖ నగరంలోని పోర్టు ఏరియాతో పాటు సముద్ర తీర ప్రాంతం పై కూడా పోలీసులు ఫోకస్ పెట్టారు.సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం విశాఖ సొంతం. నార్త్ కోస్టల్ ఏరియా గా విశాఖకు పేరు ఉంది. సు విశాలమైన పోర్టు ఉంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఉన్నాయి. దేశంలోనే అభివృద్ధి చెందుతున్న నగరంగా గుర్తింపు ఉంది. అందుకే పాకిస్తాన్ టార్గెట్ చేసే అవకాశం ఉంటుంది. అందుకే కేంద్రం హెచ్చరికలతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అయితే పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో విశాఖ నగరంలో ఎక్కడ చూసినా పోలీసులే కనిపిస్తున్నారు. అందుకే సర్వత్రా నగరవాసుల్లో ఆందోళన నెలకొంది.

## ఎడారి నుంచి పచ్చటి మొక్కల వరకు.. అనంత కథ

అనంతపురం, మే 30, గత శతాబ్దంలో ఉష్ణోగ్రత 10 డిగ్రీలు పెరిగి, నేల రాతిపర్రగా మారడంతో వర్షం నిలవక, ఆహార కొరత తీవ్రమైంది. ఈ ఎడారీకరణ లక్షల మందిని ఆకలి చావులకు గురిచేసింది. దీనిని అడ్డుకునేందుకు, 2007లో ఆఫ్రికన్ యూనియన్ 'గ్రేట్ గ్రీన్ వాల్' (జీజీడబ్ల్యూ) ప్రాజెక్టును ప్రారంభించింది, ఈ ప్రాజెక్టు రూ.68 వేల కోట్ల రూపాయలతో 11 దేశాల్లో అడవులను పెంచే లక్ష్యం కలిగి ఉంది.సహారా, ప్రపంచంలోనే అతిపెద్ద వేడి ఎడారి, 92 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి, దక్షిణ సరిహద్దులోని 11 దేశాల (సహేల్ బెల్ట్) భూమిని నిస్సారంగా మారుస్తోంది. గత 6 వేల ఏళ్లలో భూభ్రమణ మార్పుల కారణంగా ఈ ప్రాంతం పచ్చని అడవి నుంచి ఎడారిగా మారింది. గత శతాబ్దంలో ఉష్ణోగ్రత 10 డిగ్రీలు పెరిగి, నేల రాతిపర్రగా మారడంతో వర్షం నిలవక, ఆహార కొరత తీవ్రమైంది. ఈ ఎడారీకరణ లక్షల మందిని ఆకలి చావులకు గురిచేసింది.అడ్డుకునేందుకు,2007లో ఆఫ్రికన్ యూని యన్ 'గ్రేట్ గ్రీన్ వాల్' (జీజీడబ్ల్యూ) ప్రాజెక్టును ప్రారంభించింది, ఈ ప్రాజెక్టు రూ.68 వేల కోట్ల రూపాయలతో 11 దేశాల్లో అడవులను పెంచే లక్ష్యం కలిగి ఉంది. ఈ ప్రాజెక్టు సహారా వ్యాప్తిని తగ్గించి, జలస్థాయిని పెంచుతోంది.తెలుగు రాష్ట్రాల్లోని అనంతపురం జిల్లా కరవు, బోర్ల అతివినియోగం కారణంగా ఎడారీకరణ బారిన పడుతోంది. బొమ్మనహాల్, కనేకల్ వంటి ప్రాంతాల్లో భూమి నిస్సారమవుతోంది. శాస్త్రవేత్తలు ఈ సమస్యను గుర్తించి, ప్రభుత్వం, స్థానికులుచర్యలు చేపడుతున్నారు. సహారాలో విజయవంతమైన 'జాయ్' పద్ధతి అర్ధచంద్రాకార గుంతల్లో సహజ ఎరువులతో వర్షపు నీటిని మొక్కలు పెంచడం అనంతపురంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. పద్ధతి ద్వారా భారత్‌లోని కరవు ప్రాంతాల్లో భూసారాన్ని పెంచే అవకాశం ఉంది.

## రైతాంగ నూతన ఒరవడికి "వికసిత్ కృషి"

### వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్

బ్రహ్మంగారిమఠం , రైతన్న నూతన ఒరవడికి వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ఒక కొత్త చరిత్ర సృష్టిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారంకృషి సంకల్ప అభియాన్ గురించి ఒక ప్రకటన వెల్లడించారు సోమిరెడ్డిపల్లి గ్రామములో ఆదివారం కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు వ్యవసాయ ఉద్యాన పశువైద్య విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటారని అన్నారు. భారత వ్యవసాయ సంస్థ నూను గింజల పరిశోధన సంస్థ చిరుధాన్యాల పరిశోధన సంస్థ జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ తదితర సైతం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు








కర్నూలు, మే 30(శ్రీచక్ర): నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు.కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ముమ్మరంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, మే 30 (శ్రీచక్ర): నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమంపై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని లఘు చిత్రాలతో పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ ఇఎవతీఇతీతివ.ణనీల.తిని లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో మొత్తం " నేను సైబర్ స్మార్ట్ "అవగాహన కార్యక్రమాలు 1680 నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 1,28,068 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.



# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువులోపు అనుమతులు మంజూరు చేయాలి





**టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతం కావాలి**
**ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, మే 30 (శ్రీచక్ర):పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 09 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఈ ఈ ని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆరా తీశారు..ల్యాండ్ లెవెలింగ్, ముళ్ళ పొదల తొలగింపు పూర్తయిందని, సోమవారం మెటీరియల్ వస్తోందని ఏపీఎంఐపీ పిడి కలెక్టర్ కు వివరించారు. ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు దేవనకొండ మండలం ఈదుల దేవర బండ గ్రామంలో 10 ఎకరాలను కేటాయించడం జరిగిందని, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇందులో ఓూఓఇ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. బనవాసి టెక్స్టైల్ పార్కు లో త్వరితగతిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు..అలాగే మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 70 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు.. జూలై లోపు పైప్ లైన్ నిర్మాణపు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు...దూపాడు – బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాట్లు భూసేకరణ చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. రైల్వే లైన్, నీటి పైప్ లైన్, ఎయిర్ పోర్టు లు పరిశ్రమలకు కనెక్ట్ అయితే అభివృద్ధి వేగవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, గ్రీన్ కో తదితర కంపెనీ ల ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథ కానికి సంబంధించి 2135 దరఖాస్తులను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, వీటి మంజూరు ప్రగతికి సంబంధించి చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు..కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నీటి సరఫరాకు సంబంధించి ఎస్టిమేట్స్ వేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..×రూ.1.61 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.61 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 17 క్లెయిమ్స్ కు రూ. 1,57,50,166/– , వడ్డీ రాయితీ కింద ఒక క్లెయిమ్ కు రూ. 13,813/–, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కు సంబంధించి రూ 36,663/–, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,35,265/– లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 7, ఎస్సీ లకు 15, ఎస్ టి లకు 2 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఎంఐపీ పిడి ఉమా దేవి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల.. ఢీ..వ్యక్తి మృతి-ఇద్దరికి తీవ్ర గాయాలు





మంత్రాలయం , మే 30,(శ్రీచక్ర) : రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కుని ఒక వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళి గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, చెట్నెహళ్ళి గ్రామానికి చెందిన కురువ రాముడు (60) పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళ్తుండగా ఆదోని చెందిన పాండురంగడు , రాంపురం గ్రామానికి జోల రఘు అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మంత్రాలయం నుంచి మాధవరం వైపు వెళ్తు మోహిని పురం దగ్గర రెండు వాహనాలు ఢీ కున్నాయి దీంతో కురువ రాముడు తల పగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పాండురంగ , జోల రఘు కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం పై ఆరా తీశారు. మృతదేహాన్ని , పోస్టుమార్టం నిమిత్తం ,క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కర్నూలు, మే 30(శ్రీచక్ర): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.పోడూరి లలిత అనే మహిళకు రూ.1,48,327, దినేష్ కుమార్ కు రూ.2,64,008, సయ్యద్ అంజాద్ బాషా కు రూ.45,700, పూజారి జయలక్ష్మి అనే మహిళకు రూ.15000లు చెక్కులను మంత్రి టీజీ భరత్ అందజేశారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**ఆసుపత్రిలో అదనపు పార్కింగ్ స్థలాలను గుర్తించండి**
**ఆసుపత్రిలోని అంతర్గత రోడ్లను మెరుగుపరచండి**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్**



కర్నూలు మే 30 (శ్రీచక్ర): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు, ఇతర అధికారులను ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధిపై ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారులు, మున్సిపల్, హార్టికల్చర్, తదితర అధికారులతో మంత్రి టి.జి.భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి మరియు ప్రజలకు సేవలను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి యొక్క అన్ని సమస్యలను తెలియజేసినట్లయితే వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, రోగులు మరియు పేషెంట్ అటెండెంట్లు మరియు ఆసుపత్రికి వచ్చే ప్రజల కోసం గుర్తించబడిన పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. అత్యవసర ప్రాంతాల నుండి వార్డులకు ఇతర క్లిష్టమైన ప్రాంతాలకు ట్రాలీలు, వీల్‌చైర్‌ల కదలిక కోసం ప్రత్యేకంగా అంతర్గత రోడ్లను మెరుగుపరచడానికి సూచనలు జారీ చేశారు. ఆసుపత్రిలోకి రావడానికి 2వ గేట్‌ను తెరవడానికి, దానిని త్వరలో అందుబాటులోకి తీసుకురావడానికి, వాహనాలు మరియు రోగుల స్వేచ్ఛా ప్రవాహానికి లోపలికి మరియు బయటికి ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో అన్ని అఋఎ కెమెరాలు పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి మరియు క్లిష్టమైన ప్రాంతాలలో అవసరమైతే కొనుగోలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఉ స్కాన్ యంత్రాలను ఉపయోగించుకోవాలని, అన్ని ఐసీయూలు, ఓటీలు వెంటిలేటర్లు వంటి క్లిష్టమైన పరికరాలలో ఙఖూ/జనరేటర్/ఇన్వర్టర్ సౌకర్యం/కనెక్షన్ ఉండేలా చూడాలని అన్నారు. సీఎంఎస్ మోడ్‌లో విద్యుత్ పరికరాలు, ఏసీలు, జనరేటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో మరిన్ని విద్యుత్ పరికరాల నిర్వహణ ఉన్నందున వెంటనే ఏఈని నియమించాలని జెడ్పీ సీఈఓ, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈతో మాట్లాడి ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో ఆసుపత్రిలో ప్రాధాన్యతా ప్రాతిపదికన ఆక్సిజన్ పైపులైన్ల నిర్వహణను నిర్ధారించాలని, ఏదైనా లీకేజీ నోటీసు ఉంటే సరిదిద్దడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.సి.హెచ్ బ్లాక్‌లో కఠినమైన సందర్శకుల విధానాన్ని ప్రారంభించాలన్నారు. సాధారణ మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ యొక్క కఠినమైన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేయాలన్నారు. ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా పరికరాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవడానికి మరియు జిల్లా అగ్నిమాపక అధికారితో గ్యాప్ విశ్లేషణ తీసుకోవడానికి మరియు ఛార్జీల భద్రతపై అన్ని భద్రతా సిబ్బందికి శిక్షణ పొందేలా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్లోని లేఔట్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆర్టికల్చర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి డిజిటలైజేషన్ ఓపీ, ఐపీ, ఫార్మసీ, డయాగ్నోసిస్ మరియు డిశ్చార్జ్ సారాంశం వంటి ఆసుపత్రి డిజిటలైజేషన్‌ను మెరుగుపరచడానికి మరియు అధునాతన సాఫ్ట్‌వేర్‌లను స్వీకరించడం ద్వారా సంవత్సరం చివరి నాటికి దానిని పూర్తిగా కాగితరహితంగా మార్చాలన్నారు, ఏదైనా పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వ్యర్థ ఇనుప స్క్రాప్‌ను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ఆర్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

శ్రీచక్ర

శనివారం 31 మే 2025

# యోగా కార్యక్రమంలో పాల్గొనే లాగా ప్రతి ఒక్కరిని మోటివేట్ చేయాలి.- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం మే 30( శ్రీ చక్ర)యోగ రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి యోగా రిజిస్ట్రేషన్స్, మాస్టర్ ట్రైనర్స్, ట్రైనర్స్ మ్యాపింగ్, యోగా పోటీలు, తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ జూన్ 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. జిల్లాకు10 లక్షల రిజిస్ట్రేషన్స్ లక్ష్యంకాగా నేటి వరకు 5,12,403 రిజిస్ట్రేషన్స్ మాత్రమే పూర్తిచేయడం జరిగిందన్నారు. కొన్ని మండలాలు రిజిస్ట్రేషన్ లో బాగా వెనుకబడి ఉన్నాయని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేసి టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. యోగ సాధన ద్వారా కలిగే ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. జిల్లాలో అన్ని సచివాలయం పరిధిలో యోగా పోటీలను నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయంలో జరిగే యోగా కార్యక్రమాలు నాణ్యతతో ఉండాలన్నారు. ఫోటోలు లాగిన్ లో అప్డేట్ చేసి, సోషల్ మీడియాలో పెట్టాలని సూచించారు. యోగ కార్యక్రమంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలో మొదటి వరసలో ఉండే విధంగా అధికారులందరు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్నారు.గూగుల్ మీట్ లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు, జిల్లా ఆయుష్ అధికారి హరి శ్రీనివాసరావు, యోగ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు...!

**జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో క్షేత్రస్థాయి పరిశీలన. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





రామచంద్రపురం, మే 30(శ్రీచక్ర)ఈనెల 31న శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముమ్మిడివరం నియోజకవర్గనీలో పర్యటనకు సంబంధించి పటిష్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం మంత్రి సుభాష్ ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు, ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ముఖ్యమంత్రి పర్యటనల కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, పోలీస్ పోలీసు అధికారులతో కూడిన బృందం హెలిపాడ్, ప్రజావేదిక, చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై విధులు, బాధ్యతలు కేటాయించిన అధికారులకు పలు జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు జారీ చేశారు. పటిష్టమైన ఏర్పాట్ల నడుమ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను ప్రజా వేదిక, బంగారు కుటుంబాల దత్తత, సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ ఇతర కార్యక్రమాలు విజ యవంతంగా చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, రెవిన్యూ, సర్వశిక్ష అభియాన్, ఏపీ ట్రాన్స్కో, పంచా యతీరాజ్,ఆర్ డబ్ల్యు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలి

**శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగ ఒక సంజీవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**







భీమవరం మే 30( శ్రీచక్ర ) యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమవరంలోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతి కేంద్రం ప్రాంగణంలో యోగ అభ్యసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. సుమారు 150 మంది పాల్గొన్న కార్యక్రమంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం అభ్యాసన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దిన చర్యగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. శారీరక,మానసిక దృఢత్వానికి యోగ సంజీవని అన్నారు. మహిళలలో స్ఫూర్తి నింపేందుకు తాను ప్రతి రోజు యోగా కార్యక్రమానికి హాజరవుతున్నానన్నారు. మహిళలు తమ జీవిత భాగస్వామికి కూడా యోగ పై అవగాహన కల్పించి కలిసి యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. జిల్లా, డివిజన్, గ్రామ, వార్డు స్థాయిలలో కూడా ఈ యోగా కార్యక్రమాలు ప్రతిరోజు జరుగుతున్నాయని ప్రజలు వారి సమీప ప్రాంతాలలో జరిగే యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, అల్లూరి సీతారామరాజు సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు సుబ్బరాజు, కార్యదర్శి చెరుకువాడ సుబ్రహ్మణ్యం రాజు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆవుపాడు, సింగరాజు గ్రామాల నందు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం






తాడేపల్లిగూడెం మే 30 శ్రీ చక్ర.డాక్టర్ .వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట రామన్న గూడెం, ఉద్యానశాఖ నల్లజర్ల వారి ఆధ్వర్యంలో ని ప్రకాశరావు పాలెం, ఆవుపాడు, సింగరాజు గ్రామాల నందు వికసిత కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు వివిధ పంటలలో సార్వా సాగు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వివిధ ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించారు, వరిలో ఎదుర్కొంటున్న సమస్యలు, కూరగాయల సాగులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అలాగే మేలైన వంగడాలు గురించి వాటి యాజమాన్యం, ఆయిల్ ఫామ్, కోకో,కొబ్బరి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తలు, వరి పరిశోధనా స్థానం మార్టేరు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రైతులకు నూతన వంగడాలు, వ్యవసాయ నూతన సాంకేతికత పై చర్చాగోష్టి నిర్వహించి వారికున్న సందేహాలను శాస్త్రవేత్తలు నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ భారతీయ పరిశోధన మండలిశాస్త్రవేత్తలుడాక్టర్. కెరామచంద్రుడు,డాక్టర్.మేరీ రాణి మరియు డాక్టర్. ప్రేమలత, వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్.భువనేశ్వరి, డాక్టర్.పి. వి రమణ మరియు డాక్టర్. శ్రీనివాసరావు మరియు కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్. పి. విజయలక్ష్మి, డాక్టర్. వి.దీప్తి, డాక్టర్. ఏ. దుర్గా ప్రసాద్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి బబిత ప్రస్తుతం ప్రభుత్వంలోగలపథకాలగురించివివరించారు.వ్యవసాయ శాఖ అధికారి కమల్ రాజు గారు వరి ముందు వేసుకునే నవధాన్య పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి, ఉద్యాన, వ్యవసాయసహాయకులు పాల్గొన్నారు. 3.ఎఫ్ ఆయిల్ఫామ్ జనరల్ మేనేజర్ ప్రసాద్ మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.


# వాడివేడిగా వాదోపవాదాలు మధ్య ముగిసిన మున్సిపల్ సమావేశం....!

**చెరువు పూడ్చి శాశ్వత భవనాలు ఎలా కడతారు**





రామచంద్రపురం, మే 30(శ్రీచక్ర) మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సమావేశం తీవ్ర వాదోపవాదాల మధ్య వాడివేడిగా కొనసాగింది. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.దీంతో సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె వి ఎస్ ఎన్ రాజు ఆ జెండాలో చేర్చిన అంశాలపై చర్చ కొనసాగించారు. నాలుగు అంశాలు అనంతరం ఐదవ అంశంగా చేర్చబడిన అంశంపై సమావేశంలో తీవ్ర ఆదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఐదవ అంశంలో పురపాలక సంఘ ఖాళీ స్థలంలో గల చెరువును పూడ్చి కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నెట్ క్రికెట్, ఓపెన్ జిమ్, పిరమిడ్ ధ్యాన కేంద్రం, మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా షెడ్లు నిర్మించడం, వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని ఆనిదులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తీసుకువచ్చారని సభలో వివరించారు. దీంతో సమావేశంలో ఒక్కసారిగా వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి.చెరువులు పూడ్చి శాస్వత భవనాలు ఎలా కడతారు. భవనాలు నిర్మించేందుకు అనుమతులు లేవని, కాదని నిర్మించినా కాంట్రాక్టర్ కు సొమ్ములు రావని వైస్ చైర్మన్ కొలమూరు శివాజీ, పెంటపాటి శ్రీను, గుబ్బల లక్ష్మీ గణపతి రావు లతో పటు పలువురు కౌన్సిలర్లు అంశంపై వ్యతిరేకించారు. దీంతో జనసేన పార్టీ సభ్యులు అంకం శ్రీను, కవల నానాజీలు అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని వెంటనే పనులకు ఆమోదం తెలపాలని సభలో ధ్వజమెత్తారు. గతంలోనూ ఇక్కడ గల చెరువు గట్టుపై పనులకు ఆమోదాలు రాలేదని, రెవెన్యూ సిబ్బంది ఇతర అనుమతులు తీసుకున్న తర్వాతే ఏ పనులైనా ప్రారంభించడం మంచిదని పలువురు హితవు పలికారు. దీంతో సభలో ఐదవ అంశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్లో జిల్లా జట్టు విజయం సాధించాలి



కర్నూలు స్పోర్ట్స్, మే 30 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో కర్నూలు జిల్లా జర్నలిస్టు జట్టు విజయంతో తిరిగి రావాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ఆకాంక్షించారు. కర్నూలు నగరంలోని గాయత్రీ ఎస్టేట్లో జరిగిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా క్రికెట్ జట్టు జర్నలిస్టులకు ఆయన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో క్రికెట్ క్రీడకు అత్యంత ప్రాచుర్యం ఉందని ఆయన తెలిపారు. క్రికెట్ క్రీడా ఇంగ్లాండ్ లో పుట్టినప్పటికీ మన దేశాన్ని మెట్టినిల్లుగా భావించవచ్చని తెలిపారు. మన దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి గల్లీలో క్రికెట్ క్రీడా కనిపిస్తుందని చెప్పారు. మిగతా క్రీడలతో పోలిస్తే క్రికెట్ క్రీడా సులువుగా అర్థమవుతుందని తెలిపారు. ఈ క్రీడలో క్రీడాకారులందరూ సమిష్టిగా రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ క్రీడలో క్రీడాకారులు అధికంగా ఉ ఒడటం వల్ల వారి మధ్య స్నేహం, పరస్పర సహకారం వంటి అంశాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తి అల పడుతుందన్నారు. జిల్లా జర్నలిస్టులకు భవిష్యత్తులో కూడా వారికి తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టుల క్రికెట్ జట్టు మోహన్, చిరంజీవి, మేనేజర్ శివరాజ్ కుమార్, సభ్యులు స్నేహల్, రవికుమార్, శివ, సుదర్శన్, భూషణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే పినాక ఉచిత శిక్షణ.

**విద్యార్థుల్లో ఆంగ్లభాష పట్ల భయాన్ని పోగొట్టడం,ఇంటర్వ్యూలను ధైర్యంగా ఎదుర్కోవడానికి పినాక ఉపయోగపడుతుంది. బి.యాదగిరి,ఐఆర్ఎస్.**

కర్నూలు:-విద్యార్థుల్లో ఆంగ్లభాష పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందడుగు వేసేలా పినాక ఉచిత శిక్షణ తరగతులు రూపొందించామని హైదరాబాద్ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ బి.యాదగిరి అన్నారు.గత పదిరోజులుగా కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మి హైస్కూల్ లో పినాక ప్రజాసాధికర ట్రస్ట్ ఆధ్వర్యంలో బి.యాదగిరి,అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నేతృత్వంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ నిర్వహిస్తున్న పినాక ఉచిత శిక్షణ తరగతులకు ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి హజరై రెండురోజుల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాయలసీమ అన్నిజిల్లాల్లో పినాక ఉచిత శిక్షణ తరగతులు వేసవిలో నిర్వహిస్తున్నామని ప్రతి సెంటర్ లో వందమంది విద్యార్థులవరకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్,సివిల్స్ గైడెన్స్ కోర్సును మెటీరియల్ తో కూడిన ఉచిత శిక్షణ మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం, అమ్మాయిలకు హాస్టల్ వసతి కల్పిస్తున్నామని గ్రామీణ విద్యార్థులకు ఆంగ్లభాష పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యంతో ఆంగ్లభాషలో ఇంటర్వ్యూలను ఎదుర్కునేలా,వేదికలపై ప్రసంగించేలా హైస్కూల్ డైరెక్టర్ పి.దీక్షిత్,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,ప్రజాపరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కె.బలరాం,గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి వేలాదిమంది విద్యార్థులను పినాక ద్వారా ఉచితంగా శిక్షణను ఇస్తూ వారిని ఉన్నతస్థాయిలో నిలిపిన వారి ఆశయం గొప్పదని, విద్యార్థులు శ్రద్ధతో వాటిని వినియోగించుకుని గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్



## తెలుగు తమ్ముళ్లలో జోష్

కడప, మే 30, పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి కడప నగరంలో నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన మహానాడులతో పోలిస్తే కడప మహానాడు బెస్ట్ అంటున్నారు వారు. కడపలో మహానాడు ఎనౌన్స్ చేసినప్పటి నుంచి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించిన తెలుగుదేశం అధిష్టానం కొన్ని కీలకమైన మార్పులను ఈసారి తీసుకొచ్చింది. దానికి తోడు వాతావరణ పరిస్థితులు కూడా కలిసి రావడంతో మహానాడు కారణం అంటున్నారు ఆర్గనైజర్స్. సాధారణంగా మహానాడు అంటేనే నేతల ప్రసంగాలతో నిండిపోతుంది. అధినేత దృష్టిలో పడాలని ప్రతీ నాయకుడూ వారిని పొగడ్తలతో ముంచుతూ ఊకదంపుడు ప్రసంగాలు చేస్తూ ఉంటారు. ఈసారి ఆర్గనైజర్స్ అలాంటి వాటికి చెక్ పెట్టారు. అధినేత చంద్రబాబు సహా వక్తలందరూ మహానాడు ఎజెండాకు మాత్రమే కట్టుబడి ఉన్నారు. మితిమీరిన పొగడ్తలు లేకుండా వారి ప్రసంగాలు సాగాయి.ఈసారి మహానాడు ఆర్గనైజింగ్ కమిటీల్లో ప్రధాన పాత్ర వహించింది ఎక్కువ శాతం యువకులే. ముఖ్యంగా లోకేష్ టీం ఈసారి ఆర్గనైజింగ్ బాధ్యతలు వహించింది. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో ఎలాగైనా దీన్ని సక్సెస్ చేసేలా ఎక్కడా సమన్వయ లోపాలు లేకుండా జాగ్రత్త వహించారు. ఎక్కడికక్కడ వాలంటీర్లకు బాధ్యతలు అప్పజెప్తూ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. దీనికోసం సాంకేతిక సహాయం ఎక్కువగా వాడుకున్నారు.ఈసారి మహానాడులో టెక్నాలజీని బలంగా వాడుకున్నారు ఆర్గనైజర్స్. ఎంతెలా అంటే సంప్రదాయబద్ధంగా ఎప్పుడూ ఏర్పాటు చేసే సీనియర్ ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ కూడా డిజిటల్ రూపంలో నిర్వహించారు. వాకీ టాకీలు డ్రోన్ల సాయంతో ఎక్కడ ఎవరికి ఇబ్బంది అనిపించినా వెంటనే అడ్రస్ చేస్తూ మూడు రోజుల పసుపు పండుగ సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇంతకుముందు జరిగిన వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మహానాడుల్లో ప్రధానంగా కనిపించిన సమస్య ట్రాఫిక్.అవన్నీ టౌన్‌కి దగ్గర్లోనో సిటీ మధ్యనో జరగడంతో సాధారణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనే వారు. కానీ కడపలో మాత్రం ఆ సమస్య ఎదురు కాలేదు. టౌన్‌కి ఏడు కిలోమీటర్ల దూరంలోని ఒక లూప్ లైన్‌లో మహానాడు ఏర్పాటు చేయడం వల్ల కడప ప్రజలు ఈ మూడు రోజులు ట్రాఫిక్ సమస్య వల్ల ఇబ్బందులు పడలేదు. ఈ మహానాడు ప్రత్యేకతల్లో ఇదొకటిగా చెప్పుకోవచ్చు.ఈ మహానాడులో కడప, రాయలసీమ అభివృద్ధికి పెద్దపేట వేసేలా నేతల ప్రసంగాలు సాగాయి. కడప స్టీల్ ప్లాంట్ పనులు మరో 10 రోజుల్లో మొదలుపెడతామని చంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల నదుల అనుసంధానంపై మరోసారి భరోసా ఇచ్చారు. అంతేకాదు మహానాడు సంప్రదాయానికి వ్యతిరేకంగా భోజనాల్లో రాయలసీమ ప్రజల కోసం నాన్ వెజ్ ను చేర్చారు. ఈసారి మహానాడు ఇంత సక్సెస్ కావడానికి ప్రధానమైన కారణం వాతావరణం. ఎన్టీఆర్ జన్మదినం మే 28 సందర్భంగా జరిగే మహానాడు ఎప్పుడూ వేసవి తాపానికి గురవుతూనే ఉంటుంది. రాజమండ్రి విజయవాడ ఒంగోలులో జరిగిన మహానాడు సమయంలో ఎండ వల్ల అందరూ తీవ్ర ఇబ్బందులు పాల య్యారు. కానీ విచిత్రంగా ఈసారి కడప మహానాడుకు వాతావరణం పూర్తిగా అనుకూలించి ంది. 26వ తారీఖున వర్షం కురిసి నిర్వాహకులను భయపెట్టినా తర్వాత మూడు రోజులు ఆహ్లాదకర వాతావరణమే ఉండడంతో టిడిపి కార్యకర్తలు అందరూ చక్కటి వాతావరణంలో గడిపారు. వరుస స్పీచ్‌లు వినబడుతున్నా సభ ప్రాంగణం వదిలి ఎవరూ బయటికి వెళ్లలేదు. దానితో చివరి రోజున సభకు టిడిపి నేతలు ఊహించిన దానికంటే ఎక్కువ మంది పసుపు తమ్ముళ్లు బహిరంగ సభకు హాజరై మహానాడు ను సూపర్ సక్సెస్ చేశారని పార్టీ అధినాయకత్వం సంతృప్తి గా ఉంది.

# కోవర్టులు వారేనా

గుంటూరు, మే 30, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొందరు ప్రత్యర్థులతో చేతులు కలిపి మన మధ్య కోవర్టులుగా ఉంటున్నారని అన్నారు. వాళ్ళ ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారంటూ చంద్రబాబు మండిపడ్డారు. అందుకే తాను ఇప్పుడు ఎవరినీ నమ్మడం లేదన్నచంద్రబాబు నాయుడు ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ కార్యకర్తను కూడా వదిలిపెట్టనంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఎందుకంటే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలే హత్యకు గురవుతుండటం పార్టీ అధినేతకు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే వైసీపీ హయాంలో కంటే తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే టీడీపీ కార్యకర్తలు వరసగా హత్యకు గురి కావడం పట్ల చంద్రబాబు ఆందోళన చెందుతున్నట్లు కనపడుతుంది. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసులోనూ టీడీపీకి చెందిన వారే ఉన్నారని తేలింది. దీంతో పాటు ఒకే సామాజికవర్గానికి చెందిన వారి మధ్య తలెత్తిన విభేదాలు హత్యకు దారి తీశాయి. వీరయ్య చౌదరిని హత్య చేసింది వైసీపీ నేతలంటూ తొలుత ప్రచారం జరిగినా తర్వాత వారంతా టీడీపీలో ఉన్న వారే అని తేలడంతో పార్టీ అధినాయకత్వం అవాక్కయింది. అయితే కేవలం వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు, ఆధిపత్య పోరుతోనే ఈ హత్య జరిగిందని తెలిసిన తర్వాత మౌనం వహించక తప్పలేదు. చిన్న వయసులోనే వీరయ్య చౌదరి లాంటి నేతను కోల్పోవడంతో ఆవేదనలో ఉన్న అధినాయకత్వం నియోజకవర్గాల్లో మద్యం, ఇసుక, మైనింగ్ విషయాల్లోనే ఎక్కువ ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే పల్నాడు జిల్లాలో జంట హత్యలు... ఇక తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇద్దరు టీడీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఈ హత్యకు కారణం టీడీపీ వారేనని తొలుత జిల్లా ఎస్పీ ప్రకటించినప్పటికీ తర్వాత పల్నాడు ప్రాంత వైసీపీ నేతలు పిన్నెల్లి సోదరులపై కేసు నమోదు చేశారు. అయితే దీనిని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారంటున్నారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలు కోవర్టులుగా మారి ప్రత్యర్థి పార్టీల నేతలతో చేతులు కలుపుతూ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు నమ్మారు. అందుకే ఈ హత్యల్లో నేరుగా వైసీపీ వారి ప్రమేయం లేకపోయినా పరోక్షంగా ఉందని భావించిన చంద్రబాబు పార్టీలో కోవర్టులున్నారంటూ వారికి వార్నింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కేవలం కార్యకర్తలకు వార్నింగ్ ఇస్తేనే సరిపోతుందా? లేక నేతలకు కూడా కాస్త జాగ్రత్తగా ఉండాలని చెప్పాలి కదా? అన్న కామెంట్స్ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి.

# కడప కో రూల్.. విజయవాడ కో రూలా...

విజయవాడ, మే 30, జిల్లాల పేర్ల వ్యవహారంలో వైసీపీ హయంలో జరిగిన పొరపాట్లే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా జిల్లాల విభజన, వాటి పేర్లను నిర్ణయిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు.వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. చారిత్రక నేపథ్యం, పురాతన వారసత్వం, స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాజకీయ కారణాలతో జిల్లాల విభజన ఎడాపెడా చే సేశారు.ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అప్పట్లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు. కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.ఈ క్రమంలో జిల్లాలు, స్థానిక మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు ఉన్న అనుబంధాలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంటు నియోజక వర్గాలు వేర్వేరుగా ఉన్నా ఉమ్మడి జిల్లాలకు మాత్రం ఐదారు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చాయి. జిల్లాల సరిహద్దుల విభజనలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో జిల్లాలో సగటున 16-17 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండేవి. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తూర్పు కృష్ణాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో 7 సెగ్మెంట్లు, విజయవాడ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండేవి.జిల్లాల ఏర్పాటులో తూర్పు కృష్ణాను కృష్ణా జిల్లాగా, విజయవాడను ఎన్టీఆర్ జిల్లాగా విభజించారు. జిల్లాలోని కైకలూరు, నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉండేవి. దీంతో ఆ రెండు నియోజక వర్గాలను ఏలూరు జిల్లాలో కలిపేశారు. దీంతో కొల్లేరు ప్రాంతానికి కృష్ణా జిల్లాతో ఉన్న బంధం తెగిపోయింది. నూజివీడును విజయవాడకు దూరం చేసేశారు. చివరకు విజయవాడ నగరం పక్కనే ఉండే గన్నవరం విమానాశ్రయం కూడా కృష్ణా జిల్లాలో కలిసిపోయింది.విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఉన్న విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజక వర్గాలతో పాటు మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాలతో ఎన్టీఆర్ జిల్లాగా కొత్త జిల్లాను వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడ నగరానికి ఉన్న ఘనకీర్తిని మసకబార్చేలా వ్యవహరించారు. చారిత్రకంగా నదీతీరాల్లో విలసిల్లిన నగరాల్లో విజయవాడ ఒకటి. అందుబాటులో ఉన్న శాసనాల్లో శాతవాహనుల కాలం నుంచి విజయవాడ ప్రస్తావన చరిత్రలో ఉంది. కృష్ణానదికి ఉత్తరం వైపున ఉన్న విజయవాడ నగరం ప్రస్తావన అనే శాసనాల్లో వెలుగు చూసింది. చరిత్రలో కృష్ణానదీ తీరంలో విలసిల్లిన విజయవాడ నగరం ఘనమైన వారసత్వాన్ని లేకుండా చేశారు. రాజకీయంగా ప్రత్యర్థుల్ని ఇరకాటంలో పెట్టడానికే ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టేశారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో విజయవాడ ప్రస్తావన శాతవాహనుల కాలం నుంచి శాసనాల్లో కనిపిస్తుంది. అయా కాలాలను బట్టి రకరకాల పేర్లతో విజయవాడ నగరాన్ని శాసనాల్లో ప్రస్తావించారు.అందుబాటులో ఉన్న చరిత్ర ఆధారాలతో మధ్యాంధ్ర యుగంలో ప్రముఖ శైవమత క్షేత్రాల్లో ఒకటిగా విజయవాడ నగరం ప్రసిద్ధి పొందింది. బెజవాడ పేరును ప్రస్తావిస్తూ ఆయా కాలాల్లో పాలకులు, మాండలీకులు నుంచి సామాన్యుల వరకు వేయించిన శాసనాల్లో విజయవాడ పేరును పలు రకాలుగా పేర్కొన్నారు.

ఇలా బెజవాడచారిత్రకంగా ఇన్ని విధాలుగా వ్యవహరించబడి, చివరికి విజయవాడగా ప్రసిద్ధిపొందింది.ఇవి కాకుండా అమ్మవారిని కొలువైన బెజవాడను బీజవాటిక, బీజపురి, బెజ్జంవాడ, చోళరాజేంద్రపురం, అర్జునపురి, ఆంగ్లేయుల పాలనలో బ్లేజ్‌వాడగా కూడా పేర్కొన్నారు. బెజవాడ ఎండల్ని తాళలేక ఆంగ్లేయులు బ్లేజ్‌వాడగా పేర్కొన్నప్పటికీ బెజవాడ నామానికి దానికి సంబంధం లేదు.జిల్లాల విభజన సమయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించిన సమయంలో విజయవాడ జిల్లాగా ప్రకటించాలని స్థానికులు, విద్యావంతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పట్లో దానిని వైసీపీ ఖాతరు చేయలేదు. రాజకీయ కారణాలతో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరు తారక రామారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పటికే వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తొలగించుకునే క్రమంలో ఎన్టీఆర్ పేరుతో జిల్లా పేరును ప్రకటించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎన్టీఆర్ జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాల్సి ఉన్నా అప్పట్లో జగన్ ప్రభుత్వం అలా చేయలేదు.ఏపీలో టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. మాజీ సీఎం వైఎస్ మరణం తర్వాత కడప జిల్లా పేరుకు ముందు వైఎస్సార్ పేరును చేర్చారు. జిల్లాల పునర్విభజన సమయంలో వైఎస్సార్ కడప కాస్త వైఎస్సార్ జిల్లాగా మారింది. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఏర్పాటైన జిల్లాకు మాత్రం ఎన్టీఆర్ పేరును పెట్టారు. మిగిలిన చోట్ల పార్లమెంటు నియోజక వర్గ కేంద్రాలతోనే జిల్లాలు ఏర్పాటు చేశారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమైనా నాటి ప్రభుత్వం ఖాతరు చేయలేదు.కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభించడానికి ఒక్క రోజు ముందే వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా పేరు విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకప్పుడు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న విజయవాడ విమానాశ్రయాన్ని కూడా పక్క జిల్లాలోకి వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వంలో జిల్లా సరిహద్దులు, పేరు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వచ్చినా పరిష్కృతం కాలేదు.జిల్లా పేర్లు మార్పు వెనుక ప్రభుత్వానికి దురుద్దేశాలు లేకుంటే,సెంటిమెంట్ ప్రకారం పాత జిల్లా పేర్లు కొనసాగించాలని కోరిక ఉంటే, విజయవాడ నగరానికి ఔఖీ జిల్లాగా కాకుండా, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా పేరు మార్చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. వైఎస్సార్ జిల్లా వైఎస్సార్ కడప జిల్లాగా మార్చినప్పుడు .. ఎన్టీఆర్ జిల్లాను ఔఖీ విజయవాడ జిల్లాగా మారిస్తే తప్పేంటని షర్మిల ప్రశ్నించారు.

# కృష్ణానదికి పోటెత్తున్న నీరు



విజయవాడ, మే 30,నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. నైరుతి రుతుపవనాలు రాక ముందే కర్ణాటక మహారాష్ట్రలో అకాల వర్షాలు దంచి కొట్టాయి. వీటికి తోడు రుతుపవనాలు రావడంతోవర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో మే నెలలో కురిసిన అకాల వర్షాలు చెరువులు, నదులు ఎండిపోతున్నాయి. కొన్ని రోజులుగా కర్ణాటక, మహారాష్ట్ర,కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం కృష్ణా నది పై ఉన్న జూరాల డ్యామ్ శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతుంది.వచ్చే ఎన్నికల్లోనూ మనదే జయం జూరాల ప్రాజెక్టుకు... తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు కు గత మూడు రోజులుగా వరద నీరు పోటెత్తుతుంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 3,258 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 805 క్యూసెక్కులుగా ఉంది. కంటిన్యూగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 318.490 మీటర్లకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంలీలు కాగా.. ప్రస్తుతం 5.928 టీఎంసీలుగా కొనసాగుతోంది. ప్రస్తుతం వస్తున్న వరద ఇలానే కొనసాగితే మరో వారం రోజుల్లో జూరాల డ్యామ్ పూర్తి స్థాయికి నిండి గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే ఎగువన కురుస్తున్న వర్షాలకు... ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఉప నదులకు వరద నీరు పోటెత్తడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం జులై నెలలో వరద ప్రారంభం అవ్వనుండగా ఈ సారి అకాల వర్షాల కారణంగా ముందస్తుగానే శ్రీశైలం డ్యామ్ కు వరద వచ్చి చేరుతుంది. నిన్న ఉదయానికి ఎగువ నుంచి 4,462 క్యూసెక్కుల వరద వస్తుండగా 19,070 క్యూసెక్కులు ఔట్ ఫ్లో దిగువకు వెళ్తుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.20 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి ముందస్తుగానే వరద ప్రారంభం కావడంతో అప్రమత్తమైన అధికారులు ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

# 12లోపు 15 వేలు

ఒంగోలు, మే 30, తల్లికి వందనం పథకం అమలుపై కడప మహానాడులో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. బడులు తెరిచే లోపే ఈ స్కీమ్ ను అమలు చేస్తామన్నారాయన. ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు.ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక సీమ్స్ లో తల్లికి వందనం ఒకటి. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తామంది. ఈ పథకాన్ని పాఠశాలల ప్రారంభానికి ముందే అమలు చేయాలని కూటమి సర్కార్ భావిస్తోందిజూన్ లో స్కూల్స్ తెరుచుకుంటాయి. ఆ లోపే అనగా జూన్ 12న ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ఇన్నాళ్లు తల్లికి వందనం పథకం డబ్బులు ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించినట్లయింది. సీఎం చంద్రబాబే స్వయంగా జూన్ లో పథకాన్ని అమలు చేస్తామని చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తల్లికి వందనం స్కీమ్ ద్వారా ప్రతీ విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఇస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. దీంతో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ.. అంటే ఇంటర్ వరకూ చదివే పిల్లలందరికీ రూ.15వేలు చొప్పున వారి తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుంది.తల్లికి వందనం పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్‌లో ప్రభుత్వం.. రూ.9407 కోట్లు కేటాయింపులు చేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో సుమారు 69.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని విద్యాశాఖ తేల్చింది. తల్లికి వందనం పథకానికి అర్హులు కావాలంటే.. విద్యార్థులు కచ్చితంగా 75 శాతం అటెండెన్స్ నిబంధన పాటించాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. వారికే దీన్ని వర్తింపజేయనున్నారని సమాచారం. వైసీపీ సర్కార్ అమ్మఒడి పేరుతో ఈ స్కీమ్ ను అమలు చేసింది. ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా.. ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులు.

# రేషన్ వ్యవస్థలో మార్పులు

రాజమండ్రి, మే 30, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ సరఫరా లో సమూల మార్పులు జరిగాయి. అప్పటివరకు డీలర్ల వద్ద అందిస్తున్న సరుకులు ఇంటింటా పంపిణీ చేయడం ప్రారంభించారు. తొలుత ఆ బాధ్యతను వలంటీర్లకు అప్పగించారు ఏపీలో రేషన్ కార్డు లబ్ధిదారులకు కీలక సూచనలు వచ్చాయి. జూన్ 1 నుంచి రేషన్ పంపిణీలో మార్పులు జరగబోతున్నాయి. ఇకనుంచి ఎండియూ వాహనాల ద్వారా కాకుండా పాత విధానంలోనే డీలర్ల వద్ద రేషన్ సరుకులు పొందాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం ఇంటి వద్దకే సరుకులు తెచ్చి అందిస్తారు. అంతేకాకుండా ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు తెరిచి ఉంటాయని.. ఈ మార్పులను గమనించాలని ప్రభుత్వం చెబుతోంది. ఇదే విషయంపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. విజయవాడలో పర్యటించిన షాపులో ఈపాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఎం డి యు వాహనాలను రద్దు చేశామని.. బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ సరఫరా లో సమూల మార్పులు జరిగాయి. అప్పటివరకు డీలర్ల వద్ద అందిస్తున్న సరుకులు ఇంటింటా పంపిణీ చేయడం ప్రారంభించారు. తొలుత ఆ బాధ్యతను వలంటీర్లకు అప్పగించారు. అయితే రేషన్ ఇంటింటా సరఫరాకు గాను ఎండియు వాహనాలను తెరపైకి తెచ్చారు. ప్రతినెలా ఈ వాహనాలకు రూ.21 వేలను ప్రభుత్వం చెల్లించేది. అయితే డీలర్లకు కమిషన్ తో పాటు ఎండియు వాహనదారులకు సైతం భారీగా అద్దెలు చెల్లించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ ఐదేళ్లలో ఎండియు వాహనాలకే దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారు. అయితే ఈ విధానంపై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. ఎండియు వాహనాల ద్వారా భారీగా బియ్యం పక్కదారి పట్టినట్లు విమర్శలు ఉన్నాయి. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పాత విధానంలోనే రేషన్ అందించేందుకు నిర్ణయించింది. ఎండియు వాహనాలవినియోగానికి సంబంధించి కూటమి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ నెల నుంచి ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరఫరా ఉండదని తేల్చి చెప్పింది. పాత విధానంలోనే రేషన్ డీలర్ల ద్వారా డిపోల వద్ద రేషన్ విడిపించుకోవాలని సూచించింది. అందుకు సంబంధించి సమయపాలన కూడా అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నాదెండ్ల మనోహర్ దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే వాహనాల ద్వారా రేషన్ అందించేవారని.. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఈ మార్పు చేసినట్లు తెలిపారు. ఇకనుంచి రేషన్ డిపోల ద్వారా ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ అందించనున్నట్లు మంత్రి ప్రకటించారు.మరోవైపు ఎండియు వాహనదారులు తీవ్ర ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారి విషయంలో కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# అతివేగంతో డివైడర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

విశాఖ,రాష్ట్రంలో రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి ఈ ప్రమాదాల్లో అనేకమంది కుటుంబాలకు దూరం అవుతున్నారు త్వరగా వెళ్లిపోవాలని తాపత్రయంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనదారులు గమ్యస్థానంలో చేరడానికి అతివేగంతో వెళ్తున్నారు దీంతో అనేక ప్రమాదానికి గురై అక్కడకే మరణించిన సంఘటనలు చాలా చోటు చోటుచేసుకున్నాయి విశాఖ నగరంలో అర్ధరాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది తెలుగు తల్లి ఫ్లైఓవర్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు



# స్పోర్ట్స్ న్యూస్

# 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్‌ను కలిసిన ప్రధాని మోదీ




పాట్నా: వైభవ్ సూర్యవంశీ .. ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ 14 ఏళ్ల కుర్రాడు.. ఈ యేటి ఐపీఎల్‌లో సెంచరీ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఆ టీనేజర్‌ను ఇవాళ ప్రధాని మోదీ కలుసుకున్నారు. బీహార్ పర్యటనలో ఉన్న మోదీ.. పాట్నా విమానాశ్రయంలో వైభవ్‌ను మీట్ అయ్యారు. వైభవ్ పేరెంట్స్ కూడా మోదీని కలిశారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశి వీర ప్రతాపం చూపించి కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టిన విషయం తెలిసిందే.ప్రధాని మోదీని కలిసిన సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు.ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశి మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై అతను చెలరేగిన తీరు అద్వితీయం. తన స్ట్రోక్ ప్లేతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడతను.

# మామ ఇంకొకటి గెలవాలి.. ఆ తర్వాత సంబరాలు చేసుకుందాం: రజత్ పటీదార్

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఫైనల్ చేరడంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పటీదార్ సంతోషం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా తమ అభిమానుల మద్దతును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. తాము ఎక్కడికి వెళ్లినా అభిమానులు భారీ సంఖ్యలో హాజరై.. హోమ్ గ్రౌండ్ అనుభూతిని కలిగిస్తున్నారని తెలిపాడు. ఇంకొక మ్యాచ్ గెలవాల్సి ఉందని, ఆ తర్వాత అందరం కలిసి సంబరాలు చేసుకుందామని ఆర్‌సీబీ అభిమానులకు రజత్ పటీదార్ పిలుపునిచ్చాడు.గురువారం ముల్లాన్‌పూర్ వేదికగా ఏకపక్షంగా సాగిన క్వాలిఫయర్-1లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో పంజాబ్ జట్టును చిత్తు చేసింది. ఈ గెలుపుతో 9 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆర్‌సీబీ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. గతంలో 2009, 2011, 2016లో ఫైనల్ చేరిన ఆర్‌సీబీ తృటిలో టైటిల్ చేజార్చుకుంది. క్వాలిఫయర్-1 మ్యాచ్ అనంతరం మాట్లాడిన రజత్ పటీదార్.. ప్రణాళికలకు తగ్గట్లు ఆడి విజయం సాధించామని తెలిపాడు. సుయాశ్ శర్మ, ఫిల్ సాల్ట్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.'ఈ మ్యాచ్‌లో స్పష్టమైన బౌలింగ్ ప్రణాళికలతో బరిలోకి దిగాం. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లు ఈ పిచ్‌ను అద్భుతంగా ఉపయోగించుకున్నారు. సుయాష్ రాణించిన తీరు.. అతని లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్ అద్భుతం. కెప్టెన్‌గా అతని బౌలింగ్ గురించి నాకు క్లారిటీ ఉంది. అతను స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకోని బౌలింగ్ చేయాలి. అదే అతని బలం. అతని బౌలింగ్‌ను రీడ్ చేయడం బ్యాటర్లు కష్టం. నేనెప్పుడూ అతనికి మంచి చిట్కాలు చెప్పాలనుకుంటాను. నేను అతన్ని అస్సలు కన్ఫ్యూజ్ చేయను. ఈ క్రమంలో అతను కొన్ని పరుగులు ఇచ్చినా పర్వాలేదు.ఈ టోర్నీ ఆసాంతం మేం చాలా ప్రాక్టీస్ చేశాం. కాబట్టి ఒక రోజు ప్రాక్టీస్ చేయకపోవడం వల్లే వచ్చే నష్టం ఏం లేదు. ఫిల్ సాల్ట్ చాలా మ్యాచ్‌ల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అదిరిపోయే ఆరంభాలు అందించాడు. అతని బ్యాటింగ్‌కు నేను పెద్ద అభిమానిని. డగౌట్ నుంచి అతని ఆటను చూడటం అద్భుతంగా ఉంటుంది. నేను ఎప్పుడూ ఆర్‌సీబీ అభిమానులకు కృతజ్ఞతలు చెబుతాను. మా హోమ్ గ్రౌండ్ చిన్నస్వామిలో మాత్రమే కాదు.. మేము ఎక్కడికి వెళ్లినా అది మా సొంత మైదానం అనిపిస్తుంది. మా అభిమానుల్ని మేం ప్రేమిస్తున్నాం. ఇలానే మాకు మద్దతు తెలపండి. ఇంకొకటి గెలవాల్సి ఉంది.ఆ తర్వాత కలిసి వేడుక చేసుకుందాం.'అని రజత్ పటీదార్ అన్నాడు.




# క్వాలిఫయర్-1లో గెలుపుతో.. చరిత్ర సృష్టించిన ఆర్‌సిబి



ఐపిఎల్ 18వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫైనల్స్‌కి చేరింది. దీంతో కలిపి మొత్తం నాలుగుసార్లు ఫైనల్స్‌కు వెళ్లిన ఆర్‌సిబి ఈసారి కప్పు కొట్టాలని గట్టి పట్టుదలతో ఉంది. గురువారం పంజాబ్ కింగ్స్‌ని మట్టికరిపించి ఫైనల్స్‌కు చేరిన ఆర్‌సిబి పలు రికార్డులను తమ ఖాతాలో వేసుకుంది.మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో ఈ స్వల్పలక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి ఆర్‌సిబి ఛేధించింది. దీంతో ఫైనల్స్‌కి సునాయాసంగా చేరిన ఆర్‌సిబి కొన్ని రికార్డులు సాధించింది. ఐపిఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలోనే ప్రత్యర్థి జట్టును 15 ఓవర్లలోపే ఆలౌట్ చేసిన తొలి జట్టుగా ఆర్‌సిబి నిలిచింది. ఇప్పటివరకూ ఏ జట్టు ఈ రికార్డును సాధించలేదు.దీంతో పాటు ఐపిఎల్ ప్లేఆఫ్స్‌లో బంతుల పరంగా అతిపెద్ద విజయాన్ని సాధించిన జట్టుగా బెంగళూరు రికార్డుల్లోకెక్కింది ఈ మ్యాచ్‌లో 60 బంతులు మిగిలి ఉండగానే ఆర్‌సిబి విజయం సాధించింది. గతంలో ఈ రికార్డు కోల్‌కతా నైట్‌రైడర్స్ పేరిట ఉండేది. ఐపిఎల్-2024 ఫైనల్‌లో సన్‌రైజర్స్‌పై కోల్‌కతా 57 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

# ముంబై కలను చెదరగొట్టగల గుజరాత్ ఆటగాళ్లు వీరే..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా శుక్రవారం(నేడు) ఎలిమినేటర్ మ్యాచ్ ముల్లన్‌పూర్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగనుంది. ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్ కేవలం గెలవడం గురించి మాత్రమే కాదు.. చరిత్రను మార్చడం గురించి కూడా. ముంబై ఇప్పటివరకు ఎలిమినేటర్ నుంచి ఫైనల్‌కు చేరుకోలేదు. అయితే గుజరాత్ టైటాన్స్ ఈ సీజన్‌లో రెండు సార్లు ముంబైని ఓడించింది. ఇప్పటికే ముంబై జట్టు 5 సార్లు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. 6వ ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవాలని ఆశతో ముంబై ఇవాళ గుజరాత్ జట్టుతో తలపడుతోంది. నేడు జరిగే మ్యాచ్‌లో ఓడిన జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమించాల్సిందే. ఈ క్రమంలో 6వ ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవాలనే ముంబై ఇండియన్స్ కలను చెదరగొట్టగల 5గురు గుజరాత్ ఆటగాళ్ల గురించి తెలుసుకుందాం.గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. గిల్(649) ఆరెంజ్ క్యాప్ రేసులో సాయి సుదర్శన్ కంటే వెనుకబడి ఉన్నాడు. శుభ్‌మన్ గిల్ 156.39 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ కీలక మ్యాచ్‌లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆశించబడుతుంది.యువ ఓపెనర్ సాయి సుదర్శన్ తన బ్యాటింగ్ తో ఈ సీజన్‌లో అదరగొడుతున్నాడు. సాయి సుదర్శన్ నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. సాయి సుదర్శన్ ఇప్పటివరకు ఐపీఎల్ 2025లో 679 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. అతను ముంబైపై పెద్ద ఇన్నింగ్స్ ఆడగలడు.ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ తరఫున మిడిల్ ఆర్డర్‌లో కీలక పాత్ర పోషించాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 12 మ్యాచ్‌ల్లో 267 పరుగులు చేశాడు. 157.06 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతను గుజరాత్ తరఫున కొన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతను ముంబైకి ఒక పీడకలగా మారవచ్చు.గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ కృష్ణ కూడా ముంబై ఇండియన్స్ జట్టుకు అతిపెద్ద ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అతను రెండో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్‌గా ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ 14 మ్యాచ్‌ల్లో 23 వికెట్లు సాధించాడు.



# 'కోహ్లీ నీ స్థాయికి ఇది తగదు'.. మండిపడుతున్న నెటిజన్లు

ముల్లాన్‌పూర్: ఐపిఎల్ 18వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫైనల్స్‌కు చేరింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్‌లో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఆర్‌సిబి అభిమానులు పండగ చేసుకుంటున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో కోహ్లీ ఓ యువ క్రికెటర్‌తో స్లెడ్జింగ్ చేయడంతో అతనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్, ఆర్‌సిబి బౌలర్ల ధాటికి కుప్పకూలిపోయింది. జట్టు బలహీనంగా ఉన్న క్రమంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్‌ను బరిలోకి దింపారు. అయితే ఆ సమయంలో స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కోహ్లీ అతనితో స్లెడ్జింగ్ చేశాడు. 'యే తో పానీ పిలాతా హే (ఇతడు నీళ్లు అందిస్తాడు)' అని అన్నాడు. కొన్ని ఓవర్లకు ముందే ముషీర్ ఖాన్ ఆటగాళ్లకు నీళ్లు అందించాడు. దీంతో కోహ్లీ అలా అన్నాడు.అయితే స్టార్ క్రికెటర్ అయిన కోహ్లీ ఓ యువ ఆటగాడిని ప్రోత్సహించాలి కానీ.. ఇలా కించపరడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోహ్లీ స్థాయికి ఇది తగదు అని కామెంట్లు చేస్తున్నారు. అయితే కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం అతడిని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. ముషీర్ ఖాన్‌కు కోహ్లీ ఆరాధ్య క్రికెటర్ అని.. సీజన్ ఆరంభంలో కోహ్లీ తన బ్యాట్‌ని ముషీర్‌కి బహుమతిగా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఒక అన్నలా తమ్ముడిలాంటి ముషీర్‌ను ఆటపట్టించాడని కామెంట్స్ చేస్తున్నారు.

# ఆర్సీబీ టైటిల్ గెలవకపోతే భర్తకు విడాకులిస్తా: లేడీ అభిమాని

దాదాపు 9 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి తన ప్రత్యర్థులను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 18వ సీజన్‌లో తొలి క్వాలిఫయర్ మ్యాచ్ గురువారం(మే 29) నాడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ జట్టు 10 ఓవర్లు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ జట్టుపై అద్భుత విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది.ఈ సారి కప్పు ఖాయమని అటు ప్లేయర్లు, ఇటు ఆర్సీబీ అభిమానులు ధీమగా ఉన్నారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన మ్యాచ్ సమయంలో చాలా ఫన్నీ విషయం కనిపించింది. మైదానంలో ఉన్న ఒక మహిళ తన చేతిలో ఒక పోస్టర్ పట్టుకుని కనిపించింది. దానిపై"ఆర్సీబీ ఈ సారి టైటిల్ గెలవకపోతే నేను నా భర్తకు విడాకులు ఇస్తాను" అని రాసి ఉంది. ఇప్పుడు పోస్టర్‌తో ఉన్న ఆ మహిళ ఫోటో చాలా వేగంగా వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు ఫన్నీ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతంగా ఆడి ఫైనల్ కు చేరుకోవడం ఇదే మొదటి సారి కాదు. ఇప్పటికే మూడు సార్లు ఫైనల్‌కు చేరి కప్పు గెలవకుండానే నిష్క్రమించింది. ఫైనల్ కు చేరడం దీంతో నాలుగో సారి. కానీ ఈ సారి ఆర్సీబీ జట్టు చరిత్ర సృష్టించి తొలి సారి ప్రతిష్టాత్మక టైటిల్‌ను కైవసం చేసుకుంటుందని అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఫైనల్‌కు దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్‌తో గురువారం ముల్లాన్‌పూర్ వేదికగా ఏకపక్షంగా సాగిన క్వాలిఫయర్-1లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బౌలింగ్‌లో నిప్పులు చెరిగి పంజాబ్ కింగ్స్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసిన ఆర్‌సీబీ.. అనంతరం ఫిల్ సాల్ట్ విధ్వంసంతో సునాయస విజయాన్నందుకుంది. 9 ఏళ్ల తర్వాతా ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18 ఏళ్ల తమ కలను సాకారం చేసుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. మరోవైపు ఊహించని ఆటతీరుతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పంజాబ్ కింగ్స్‌కు క్వాలిఫయర్-2 రూపంలో మారో అవకాశం ఉంది. ఈ మ్యాచ్ హోరా హోరీగా సాగుతుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది.









# ఈ కాలంలో ఈ పండు తినండి... షుగరు అనేదే రాదు



1 నేరేడు పండును జామున్ లేదా బ్లాక్ ప్లమ్ అని కూడా అంటారు. ఇది రుచితోపాటు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన పండు. వర్షాకాలంలో లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నేరేడు పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచదు. ఇందులో "జాంబోలిన్" అనే సమ్మేళనం ఉంటుంది, ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చడాన్ని నిరోధించడం ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంటువ్యాధుల నుంచి రక్షిస్తుంది నేరేడు పండు, దాని గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక మూత్ర విసర్జన, దప్పిక వంటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. నేరేడు పండులో పీచు పదార్థం మెండుగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. కడుపునకు సంబంధించిన సమస్యలను తగ్గించి, పేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. నేరేడు పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అంటువ్యాధులు, జలుబు, దగ్గు వంటి సాధారణ అనారోగ్యాల నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఫైబ్రోమయాల్జియా కావచ్చు.. జాగ్రత్త! " ఖాళీ కడుపుతో మాత్రం తినొద్దు ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. అలాగే పొటాషియం అధికంగా ఉంటుంది. రక్త నాళాలను విస్తరించి రక్త ప్రవాహాన్ని సులభతరం చేసి రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు గుండె కండరాలను బలోపేతం చేసి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నేరేడు పండులో ఆంథోసైనిన్‌లు, ఫ్లేవనాయిడ్‌లు, పాలిఫెనాల్స్‌తో సహా అనేక రకాల శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మొటిమలు, ముడతలు తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహార ఎంపిక. నేరేడు పండులో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఎముకలు దృఢంగా ఉండటానికి సహాయపడతాయి. అయితే వీటిని ఎప్పుడూ ఖాళీ కడుపుతో తినకూడదు.

# కాళ్ళ వాపులు, నొప్పులు.. కిడ్నీ సమస్యలే కాదు ఇవి కూడా కారణాలు కావచ్చు!

చాలామంది కాళ్ల నొప్పులు, కాళ్ల వాపులతో బాధపడుతూ ఉంటారు. కాళ్ళలో నీరు చేరి నొక్కితే సొట్టలు పడుతున్నాయని, అనారోగ్య సమస్య వచ్చిందని తెగ దిగులు పడుతూ ఉంటారు. అయితే కాళ్ల వాపులు ఏర్పడడానికి అనేక కారణాలు ఉంటాయి. కొంతమందికి చిన్న చిన్న కారణాలతో కూడా కాళ్లు వాపులు వస్తూ ఉంటాయి. కదలకుండా కూర్చుని పని చేసే వాళ్ళకి, లేదా ఎక్కువ దూరం ప్రయాణాలు చేసే వాళ్ళకి కాళ్లవాపు వస్తూ ఉంటుంది. కాళ్ళ వాపులు ఎందుకు వస్తాయి? అయితే నొప్పులు ఎక్కువగా ఉంటేనే కాళ్ల వాపు గురించి పట్టించుకుంటారు. లేదంటే కాళ్ల వాపు గురించి పెద్దగా ఎవరు పట్టించుకోరు. అయితే కాళ్ల వాపుకి గల కారణాలు ఏమిటి? ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉంటే కాళ్ల వాపులు వస్తాయి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కిడ్నీ సమస్యలే కాదు కాళ్ళ వాపులకు అనేక కారణాలు చాలామంది కిడ్నీ పనితీరు తగ్గినప్పుడు మాత్రమే కాళ్ళ వాపులు వస్తాయని చెబుతూ ఉంటారు. కానీ



కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు కాళ్ల వాపు రావడం సాధారణమైన విషయం అయినప్పటికీ కేవలం కిడ్నీ సమస్య వల్లనే కాళ్ల వాపులు రావు. ఇంకా కాళ్ళ వాపులకు అనేక కారణాలు కూడా ఉన్నాయి.కాళ్ల రక్తనాళాలు లీక్ అవ్వడం వల్ల కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. ఈ కారణాలతోనూ కాళ్ళ వాపులు కొన్ని రకాల మెడిసిన్స్ వాడటం వల్ల, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల, నొప్పులు తగ్గే టాబ్లెట్లు వేసుకోవడం వల్ల కూడా కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. గుండె సమస్య ఉన్నప్పుడు, లివర్ పనితీరు తగ్గినప్పుడు, థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నప్పుడు కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్ ఉన్న వాళ్ళల్లో డయాబెటిక్ న్యూరోపతి వంటి సమస్యలు ఉన్నప్పుడు కాళ్ల వాపు వచ్చే అవకాశం ఉంది. హార్మోన్ల మార్పు కారణంగా కాళ్ళ వాపులు కాళ్ల రక్తనాళాలలో వాల్వ్ పనితీరు సరిగా లేకపోతే కాళ్లు, పాదాలలో నీరు చేరి కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. శరీరంలో హార్మోన్ల ఇన్ బాలన్స్ వల్ల కూడా కాళ్ళ వాపులు వచ్చే అవకాశం ఉంది .ఇక గర్భవతిగా ఉన్న సమయంలో కూడా శరీరంలో హార్మోన్ల మార్పు కారణంగా కాళ్ళ వాపులు వచ్చే అవకాశం ఉంది. కాళ్ళ వాపులను నిర్లక్ష్యం చెయ్యొద్దు. అవి ఎందుకు అలా వచ్చాయో తెలుసుకుని సరైన వైద్యుల సలహాలను తీసుకుని జాగ్రత్త పడితే మంచిది.

# విపరీతమైన తలనొప్పి, కాలు, చెయ్యి తిమ్మిరి.. బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం!

హార్ట్ స్ట్రోక్ తో మాత్రమే కాదు బ్రెయిన్ స్ట్రోక్ తో కూడా ప్రాణాల మీదకు వస్తుంది. హార్ట్ స్ట్రోక్ అయినా, బ్రెయిన్ స్ట్రోక్ అయినా ముందు చెప్పే వస్తుంది. అయితే మన శరీరంలో కలిగే మార్పులను, కనిపించే లక్షణాలను జాగ్రత్తగా గుర్తించి ముందుగానే చికిత్స తీసుకోగలిగితే వీటి నుంచి బయటపడవచ్చు. ప్రస్తుతం సమాజంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే లక్షణాలు చాలామంది బ్రెయిన్ స్ట్రోక్ తో మంచం పడుతున్నారు. కదలలేని స్థితిలోకి చేరుకుంటున్నారు. ఇంకా అటువంటివారు మన శరీరం ముందుగానే ఇచ్చే లక్షణాలను గుర్తించి వైద్య సహాయం తీసుకుంటే బ్రెయిన్ స్ట్రోక్ నుంచి బయటపడవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు ఎటువంటి లక్షణాలను చూపిస్తుంది అనే వివరాలలోకి వెళితే ఈ లక్షణాలు ఉంటె జాగ్రత్త బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి ముందు కొన్ని లక్షణాలు మనకి కనిపిస్తాయి, ముఖం, చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి రావడం, విపరీతమైన బలహీనత, మాట్లాడడంలో ఇబ్బంది ఎదురు కావడం వంటి లక్షణాలు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కనిపిస్తాయి. ఇది మాత్రమే కాదు ఒక కన్ను లేదా రెండు కళ్ళల్లో అస్పష్టమైన, లేదా డబుల్ దృష్టి, అంతేకాకుండా అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెదడులోని ఏ భాగం ప్రభావితమైంది అనే దానిని బట్టి లక్షణాలు ఒక్కొక్కసారి వాంతులు, కళ్ళు తిరిగి పడిపోవడం, నడవడం లోనూ, బ్యాలెన్సింగ్ చేయడంలోనూ ఇబ్బంది ఎదుర్కోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే బ్రెయిన్ స్ట్రోక్ యొక్క లక్షణాలు మెదడులోని ఏ భాగం ప్రభావితమైంది అనే దానిపైన ఆధారపడి ఉంటాయి. ఇక కొన్ని సందర్భాలలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్ళ రెప్పలు మూత పడిపోవడం ఏదైనా మింగడంలో ఇబ్బంది కంటి కదలికలలో మార్పులు రావడం వంటివి కూడా కనిపిస్తాయి. మీకీ సమస్య ఉన్నట్టే... జాగ్రత్త! అసలే నిర్లక్ష్యం చెయ్యొద్దు బ్రెయిన్ స్ట్రోక్ అనేది చాలా అత్యవసరమైన వైద్య పరిస్థితి. పైన పేర్కొన్న లక్షణాలలో ఏ లక్షణం కనిపించినా వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి లేదంటే కదలలేని స్థితికి చేరుకోవచ్చు స్ట్రోక్ వల్ల మెదడుకు శాశ్వత నష్టం జరగవచ్చు. దీర్ఘ కాలిక వైకల్యం రావచ్చు. కొన్ని కేసులలో ఇది మరణానికి కూడా దారి తీయవచ్చు. కాబట్టి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కనిపిస్తే అసలే నిర్లక్ష్యం చేయకండి.



# మామిడి పండు తింటే కచ్చితంగా క్యాన్సర్ వస్తుంది!




మామిడిపండును కాల్షియం కార్బైడ్ వంటి హానికరమైన రసాయనాలతో కృత్రిమంగా పండిస్తే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలతోపాటు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాల్షియం కార్బైడ్ అనేది మామిడిపండ్లను వేగంగా పండించడానికి అక్రమంగా ఉపయోగించే ఒక రసాయనం. ఇది నీటితో కలిసినప్పుడు ఎసిటిలిన్ వాయువును విడుదల చేస్తుంది. ఈ ఎసిటిలిన్ వాయువులో తరచుగా ఆర్సెనిక్, ఫాస్ఫరస్ హైడ్రైడ్‌లు వంటి హానికరమైన మలినాలు ఉంటాయి. ఇవి మానవ ఆరోగ్యానికి విషపూరితం. క్యాన్సర్ ప్రమాదం కాల్షియం కార్బైడ్ మరియు దానిలోని మలినాలకు దీర్ఘకాలికంగా గురికావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటివి వస్తాయి. వీటితోపాటు కాల్షియం కార్బైడ్‌తో పండిన పండ్లను తినడం వల్ల అనేక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాల వంటి జీర్ణ సమస్యలు, తలనొప్పి, మైకం, మానసిక సమస్యలు, నిద్రలేమి, జ్ఞాపకశక్తి కోల్పోవడం, బలహీనత, తిమ్మిర్లు, మూర్ఛ వంటి నరాల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది. గొంతు మంట, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంలాంటి శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. చర్మ సమస్యలు చర్మంపై దద్దుర్లు, పుండ్లు రావడంతోపాటు కొన్ని తీవ్రమైన సందర్భాల్లో గుండె వైఫల్యం, ఇతర ప్రాణాంతక సమస్యలకు కూడా దారితీయవచ్చు. సహజంగా పండ్లు పండటానికి ఎథిలీన్ అనే మొక్కల హార్మోన్ కారణం. కృత్రిమంగా పండించడానికి ఉపయోగించే ఎథిలీన్ గ్యాస్ సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. చాలా దేశాలలో దీనికి అనుమతి ఉంది. కాల్షియం కార్బైడ్‌తో పోలిస్తే ఎథిలీన్ ఆరోగ్య సమస్యలను కలిగించదు. కృత్రిమంగా పండిన మామిడి పండ్లను గుర్తించడం ఎలా? రసాయనాలతో పండిన మామిడి పండ్లు ప్రకాశవంతమైన, అసహజమైన పసుపు లేదా ఆకుపచ్చ రంగులో ఉంటాయి కానీ లోపల పచ్చిగా ఉండవచ్చు. సహజంగా పండినవి సాధారణంగా ఏకరీతి రంగును కలిగి ఉంటాయి. కృత్రిమంగా పండిన మామిడిపండ్లకు సహజమైన తీపి రుచి ఉండదు. కొన్నిసార్లు రసాయన లేదా వెల్లుల్లి వాసన రావచ్చు. నోట్లో పెట్టినప్పుడు కొద్దిగా మంటగా అనిపించవచ్చు. ఒక బకెట్ నీటిలో మామిడిపండ్లను వేయండి. రసాయనాలతో పండినవి తేలిపోతాయి, సహజంగా పండినవి మునిగిపోతాయి. కాల్షియం కార్బైడ్ వాడిన పండ్లపై నల్లటి మచ్చలు లేదా తెల్లటి పొడి అవశేషాలు ఉండవచ్చు.నేరుగా రైతుల నుండి మామిడి పండ్లను కొనుగోలు చేయండి. సహజంగా పండిన పండ్లను ఎంచుకోండి. పండ్లు కొన్న తర్వాత వాటిని బాగా కడిగి, అవసరమైతే ఉప్పు నీటిలో కొంతసేపు నానబెట్టి తినండి. సీజన్‌లో లభించే పండ్లను మాత్రమే తినడానికి ప్రయత్నించండి.ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని భారతదేశంలోఈూాంఎ నిషేధించింది. అయినప్పటికీ ఇది ఇంకా వాడుకలో ఉంది కాబట్టి పండ్లను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం

# నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు తిన్నారా?


1 నెల్లూరు చేపల పులుసు ఆంధ్రప్రదేశ్ వంటకాల్లో చాలా ప్రసిద్ధి చెందింది. దీని ప్రత్యేకత దాని చింతపండు పులుపు, కారం, మసాలాల సమతుల్యత. ఇది గరం మసాలాలు లేకుండా కేవలం మెంతులు, వెల్లుల్లి, కొన్ని ఇతర మసాలాలతో చేసే పాత పద్ధతిలో చేయడంవల్ల చాలా రుచిగా ఉంటుంది. నెల్లూరు చేపల పులుసు ఎలా తయారు చేస్తారనే విషయాన్ని తెలుసుకుందాం. కావాల్సిన పదార్థాలు చేప ముక్కలు: 1 కిలో (బొచ్చ, కోరమీను, రవ్వ చేపలు వంటివి మంచివి. ముక్కలు మందంగా ఉంటే పులుసులో విరిగిపోకుండా ఉంటాయి.) చింతపండు: 80 గ్రాములు (సుమారు పెద్ద నిమ్మకాయ సైజు) ఉల్లిపాయలు: 1-2 పెద్దవి (సన్నగా తరిగినవి లేదా పేస్ట్ చేసినవి) టమాటాలు: 2-3 మధ్యస్థంగా (ముక్కలుగా తరిగినవి లేదా పేస్ట్ చేసినవి - కొందరు నెల్లూరు వంటకాల్లో టమాటా వాడరు) పచ్చిమిర్చి: 3-4 (నిలువుగా చీల్చినవి) కరివేపాకు: 2-3 రెమ్మలు అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ (కొందరు పాత పద్ధతిలో వాడరు, మసాలా పొడిలో వెల్లుల్లి కలుపుకుంటారు) పసుపు: 1/2 టీస్పూన్ కారం పొడి: 2-3 టేబుల్ స్పూన్లు (మీ కారానికి తగ్గట్టు) ఉప్పు: రుచికి సరిపడా నూనె: 4-5 టేబుల్ స్పూన్లు (నువ్వుల నూనె లేదా వేరుశెనగ నూనె మంచిది) మామిడికాయ ముక్కలు: 1/2 (కొంచెం పుల్లని మామిడికాయ, సీజన్ లో ఐచ్ఛికం) కొత్తిమీర: కొద్దిగా (తరుగు) తాలింపు కోసం: మెంతులు: 1/2 టీస్పూన్ ఆవాలు: 1/2 టీస్పూన్ జీలకర్ర: 1/2 టీస్పూౕచివరగా వేసే మసాలా పొడి కోసం (ముఖ్యమైనది) మెంతులు: 1 టీస్పూన్ ఫైబ్రోమయాల్జియా కావచ్చు.. జాగ్రత్త! " ధనియాలు: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర: 1/2 టీస్పూన్ వెల్లుల్లి రెబ్బలు: 8-10 (పొట్టు తీసినవి) తయారీ విధానం చేప ముక్కలు సిద్ధం చేయడం చేప ముక్కలను 2-3 సార్లు శుభ్రంగా కడగండి. ఉప్పు, నిమ్మకాయ లేదా పసుపు వేసి కడగడం వల్ల చేప వాసన తగ్గుతుంది. శుభ్రం చేసిన చేప ముక్కలను ఒక వెడల్పాటి గిన్నెలోకి తీసుకుని, కొద్దిగా ఉప్పు, పసుపు, 1-2 టీస్పూన్ల కారం వేసి జాగ్రత్తగా కలపండి. ముక్కలకు బాగా పట్టేలా చూడండి. చింతపండు పులుసు చింతపండును ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగే వరకు వేడి నీళ్లు పోసి 15-20 నిమిషాలు నానబెట్టండి. నానిన తర్వాత, చింతపండును చేతితో బాగా పిసికి, చిక్కటి రసం తీయండి. గుజ్జును పక్కన పారవేయండి. మసాలా పొడి తయారీ ఒక చిన్న పాన్/కడాయి తీసుకుని, మెంతులు, ధనియాలు, జీలకర్ర వేసి దోరగా, సువాసన వచ్చే వరకు వేయించండి. రంగు మారకూడదు. వీటిని చల్లార్చి, మిక్సీలో లేదా రోట్లో పొడి చేసుకోండి. ఈ పొడికి వెల్లుల్లి రెబ్బలను చేర్చి, మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా (అల్లం వెల్లుల్లి పేస్ట్ లా) మిక్సీ పట్టుకోండి. ఇది పులుసుకు మంచి సువాసన, రుచిని ఇస్తుంది. పులుసు తయారీ ఒక మందపాటి అడుగున్న వెడల్పాటి కడాయి లేదా పాన్ తీసుకుని, నూనె వేసి వేడి చేయండి. నెల్లూరు చేపల పులుసుకి నూనె కొంచెం ఎక్కువగా ఉంటేనే రుచిగా ఉంటుంది. నూనె వేడి అయ్యాక, తాళింపు కోసం ఆవాలు, మెంతులు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. మెంతులు ఎర్రగా వేగితే మంచి ఫ్లేవర్ వస్తుంది. తరువాత కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేయించండి. సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. (కొందరు టమాటా పేస్ట్ లేదా ముక్కలు ఈ దశలో వేస్తారు, పచ్చి వాసన పోయే వరకు వేయించాలి). ఇప్పుడు ముందుగా సిద్ధం చేసుకున్న చింతపండు పులుసును వేయండి. రుచికి సరిపడా ఉప్పు, కారం పొడి, పసుపు వేసి బాగా కలపండి. పులుసును బాగా మరిగించి చిక్కబడటం ప్రారంభించిన తర్వాత నూనె పైకి తేలే వరకు సుమారు 10-15 నిమిషాలు మరగనివ్వాలి. ఈ దశలో మామిడికాయ ముక్కలు (వాడేటట్లయితే) వేసి మరో 5 నిమిషాలు ఉడికించండి. చేపలు వేయడం పులుసు బాగా మసిలిన తర్వాత, ముందుగా మారినేట్ చేసి పెట్టుకున్న చేప ముక్కలను పులుసులో జాగ్రత్తగా ఒక్కొక్కటిగా పేర్చండి. చేప ముక్కలు వేసిన తర్వాత గరిటెతో కలపకుండా, కడాయిని పట్టుకొని అటు ఇటు నెమ్మదిగా కదపండి, తద్వారా ముక్కలు పులుసులో మునిగిపోతాయి. గరిటెతో కలిపితే ముక్కలు విరిగిపోయే అవకాశం ఉంది. మూత పెట్టి, తక్కువ మంటపై 7-10 నిమిషాలు ఉడికించండి. చేపలు త్వరగా ఉడుకుతాయి కాబట్టి ఎక్కువ సేపు ఉడికించకూడదు. మసాలా సర్వింగ్ చేపలు ఉడికిన తర్వాత, ముందుగా తయారుచేసుకున్న మెంతులు-ధనియాలు-జీలకర్ర-వెల్లుల్లి పేస్ట్ (మసాలా పొడి) వేసి, మరోసారి కడాయిని నెమ్మదిగా కదపండి. కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి, మరో 2-3 నిమిషాలు సన్నటి మంటపై ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. నెల్లూరు చేపల పులుసు వెంటనే తినడం కంటే, 3-4 గంటల తర్వాత లేదా మరుసటి రోజు తింటే రుచి చాలా బాగుంటుంది. మసాలాలు చేపలకు బాగా పట్టి రుచి మెరుగుపడుతుంది. ఈ నెల్లూరు చేపల పులుసు వేడి వేడి అన్నంతో చాలా రుచిగా ఉంటుంది.







# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

## ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్




అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.



# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

## నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నవెూదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశా రంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. కానీ ఇప్పుడు మాత్రం




ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై రి సినిమా చూసేందుకు ఎదురు చూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బద్దది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుం దేమోన న్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# హోంబలే ఫిలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

## అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ


కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన




క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడికాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# గద్దర్ అవార్డుల ప్రకటన


**ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ**
**ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్**
**ఉత్తమ నటిగా నివేదా థామస్**
**ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్**
**అవార్డుల వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్**





గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు.

ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా






అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)




ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు
ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో)
ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**